నేడు బాలాజీనగర్‌లో సంక్షేమ సంఘం ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. కాలనీ ఆవిర్భావం తర్వాత తొలి సారి ప్రత్యక్ష ఎన్నికల ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోబోతున్నారని స్థానికులు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం బాలాజీనగర్‌లోని హౌసింగ్‌బోర్డు కమ్యూనిటీ హాల్‌ను సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, అదే రోజున సాయంత్రం ఎన్నికల ఫలితాలు వెలువడుతాయని నిర్వాహకులు తెలిపారు. కాగా అధ్యక్ష పదవి కోసం సాధు ప్రతాప్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి పోటీ పడుతున్న విషయం తెలిసిందే. కాలనీలో నివాసం ఉండే నాయకులు, ప్రజలు బహిరంగంగా ఏ ఒక్క వర్గానికి సంపూర్ణ మద్దతు ఇవ్వకుండా మౌనంగా ఉండటంతో ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తిగా మారింది.



శ్రీహరినగర్‌లో మొక్కలు నాటుతున్న శంకర్ తదితరులు

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ యువజన విభాగం 65వ ఆవిర్భావ వేడుకలను శనివారం బాలాజీనగర్ డివిజన్ శ్రీహరినగర్‌లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువజన విభాగం నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో శ్రీహరినగర్‌లో పూలమొక్కలు నాటారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని ఆయన నాయకులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిఫ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు సుల్తాన్, శ్రవణ్, అఫ్సర్, పవన్, చిన్నా, విక్రమ్, అంజి పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 38, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 45, కాకరకాయ 26, బీరకాయ 26, క్యాబేజీ 11, బీన్స్ 55, క్యారెట్ 41, గోబిపువ్వు 20, దొండకాయ 26, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 16, సొరకాయ 15, పొట్లకాయ 13, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఫ్లైఓవర్‌పై పైపు లైన్ల మార్పు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ టూ హైటెక్ సిటీ మార్గంలో ఉన్న రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్‌పై పాడైన వర్షపు నీటి పైపులను జీహెచ్‌ఎంసీ మూసాపేట సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు శనివారం తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైపుల్లో చెత్త నిండి ఫ్లైఓవర్‌పై వర్షపు నీరు నిలిచిన విషయం తెలిసిందే. స్పందించిన అధికారులు పాతవి తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులు అమర్చారు.

చెత్త కుండీలు నిండాయి.. తొలగించండి..!



కేపీహెచ్‌బీ ఎంఐజీ బస్టాపు సమీపంలో పార్కు వద్ద ఉన్న చెత్త డబ్బాలు నిండిపోయాయి. దీంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. కుండీలు నిండిపోవడంతో స్థానికులు చెత్తను కింద వేస్తున్నారు. వెంటనే జీహెచ్‌ఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు స్పందించి చెత్తకుండీల్లో చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఆంధ్రజ్యోతి

గుంతలు ఏర్పడ్డాయి.. జాగ్రత్త సుమా!



కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లోని ఆర్‌యూబీ చౌరస్తా నుంచి గోపాల్‌నగర్ వెళ్లే మెయిన్‌రోడ్డులో గుంతలు ఏర్పడ్డాయి. తాత్కాలికంగా మొరం వేసినా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కుంగిపోయింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, కోరుతున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఆంధ్రజ్యోతి


వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మియాపూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మెడికవర్ ఆస్పత్రి చందానగర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి సంయుక్త ఆధ్వర్యంలో మియాపూర్‌లోని వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో రక్తపోటు, షుగర్, ఈసీజీ, ప్యాప్స్మియర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) తదితర పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ భార్గవ్, డాక్టర్ అబ్రహం లింకన్, డాక్టర్ షమీర్ సేవలందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. పర్యావరణంలో వస్తున్న మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని వారు పేర్కొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్, సంఘ సేవకుడు వెంకట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివ రామకృష్ణ, విష్ణు ప్రసాద్, మెడికవర్ ఆస్పత్రి ప్రతినిధి నరేష్ పాల్గొన్నారు.


మాజీమంత్రి కేటీఆర్‌కు రాఖీ కడుతున్న వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి


కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీలు కట్టిన మహిళలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


కాంగ్రెస్ నాయకుడు భాస్కర్‌కు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క


కేపీహెచ్‌బీలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

తోబుట్టువుల తోడుగా.. అనుబంధాలే రక్షగా

- కూకట్‌పల్లిలో ఘనంగా రక్షా బంధన్

కూకట్‌పల్లి/ కేపీహెచ్‌బీ కాలనీ/ హైదర్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో శనివారం రాఖీ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నాదమ్ముళ్లకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సామాన్య ప్రజానీకంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాధవరం కృష్ణారావుకు నియోజకవర్గ మహిళలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే చీరలను పంపిణీ చేశారు. అలాగే, కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీషబాబురావు, కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో, కూకట్‌పల్లి వ్యవసాయ శాఖ చైర్మన్ పుష్పారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, ఛత్రపతి ధర్మరక్షణ సేన అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్ రాఖీ పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు, వివేకానందనగర్ మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు స్థానిక మహిళలు రాఖీలు కట్టారు. నాయకులు మహిళలకు బహుమతులు అందజేశారు.



కూకట్‌పల్లిలో చిన్నారుల రాఖీ సంబరాలు


ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న మహిళలు


ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్‌కు రాఖీ కడుతున్న సోదరి


కూకట్‌పల్లి కార్పొరేటర్ సత్యనారాయణరావుకు రాఖీ కడుతున్న సోదరి


మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్‌కు రాఖీలు కడుతున్న సోదరీలు


ఆర్టీసీ కూకట్‌పల్లి డిపోలో డీఎం హరి ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు


ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న సోదరీమణులు


పారిశుధ్య కార్మికులతో ఛత్రపతి ధర్మరక్షణ సేన అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్


కాంగ్రెస్ మహిళా నాయకులతో టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి


జేఎన్‌టీయూ రోడ్డులో ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు రాఖీ కడుతున్న చిన్నారి


కాంగ్రెస్ పార్టీ ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావుకు రాఖీ కడుతున్న మహిళలు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- అడ్డగుట్ట కాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం

హైదర్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్ట కాలనీలో రూ.6,36,78,000తో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. అడ్డగుట్ట కాలనీలో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా అన్ని హంగులతో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మించామని, నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రజలు శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సరైన వేదిక లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు ఈ హాల్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అన్ని సౌకర్యాలు, నాణ్యత ప్రమాణాలతో నిర్మించామని, ఫంక్షన్‌హాల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి గతంలో సీఎం రేవంత్‌రెడ్డి రూ.1650 కోట్లు మంజూరు చేశారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చెప్పారు.


మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు

హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు..

మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ ప్రారంభం కావడంతో అడ్డగుట్ట కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయిన మూడేళ్ల తర్వాత ప్రారంభమైందని, ఇప్పుడు కాలనీలో అన్ని వసతులతో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

కారుపై మూత్ర విసర్జన చేయొద్దన్నందుకు కత్తితో దాడి

- తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న బాధితుడు

పేట్ బషీరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసి ఉన్న కారు వద్ద మూత్ర విసర్జన చేయొద్దన్న పాపానికి నలుగురు దుండగులు ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగింది. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... శామీర్‌పేట మండలం తూంకుంటకు చెందిన మున్నూరు కాపు సురేష్‌కుమార్, అతని స్నేహితులు కాసుల వంశీగౌడ్, మనీందర్‌రెడ్డి, బాల్‌రెడ్డిలు తూంకుంట నుంచి శుక్రవారం రాత్రి బిర్యానీ తినేందుకు అంగడిపేటలోని బ్రిస్ట మండీ వద్దకు వచ్చారు. కారును పార్క్ చేసి మండీ వద్దకు వెళ్లగా బంద్ చేసి ఉంది. దీంతో వారు తిరుగు ప్రయాణమయ్యేందుకు కారు వద్దకు రాగా, ఓ యువకుడు కారుపై మూత్ర విసర్జన చేస్తున్నాడు. ఇది గమనించిన వంశీగౌడ్ అలా చేయొద్దని అనడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మూత్ర విసర్జన చేస్తున్న యువకుడితో పాటు మరో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు తమ వెంట తెచ్చుకున్న కత్తితో దాడికి యత్నించారు. భయంతో ముగ్గురు స్నేహితులూ పారిపోగా ఒంటరిగా ఉన్న వంశీగౌడ్‌పై నలుగురు దుండగులు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. స్థానికులు బాధితుడిని రెనోవా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోదకు తరలించారు. ఇతనిపై దాడి చేసిన వ్యక్తి గతంలో గుండ్లపోచంపల్లిలో ఓ దళితుడిపై దాడి చేసి జైలుకెళ్లి వచ్చిన జయంత్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇతనిపై పేట్ బషీరాబాద్ పీఎస్‌లో రెండు కేసులు నమోదైనట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు

- రాకపోకలకు వాహనదారుల అవస్థలు

గాజులరామారం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారులు వర్షపు నీటితో చెరువులను తలపిస్తున్నాయి. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం రాంకీ అపార్టుమెంట్ ముందు, గాజులరామారం గ్రామం చిత్తారమ్మ ఆలయం సమీపంలో ఉన్న ప్రధాన రోడ్లు వర్షం నీటితో నిండిపోతున్నాయి. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేయకపోవడంతో వాహనదారులు, స్థానికులు రోడ్లపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడిందంటే ద్విచక్రవాహనాలు ఆ నీటిలో కొట్టుకుపోయేలా వరద రావడంతో వాహనదారులు గంటల కొద్దీ రోడ్లపైనే తడిసి ముద్దవుతున్నారు. వాహనాలు వర్షపునీటిలో ఆగిపోవడం వల్ల నెట్టుకుంటూ వెళ్లాల్సి వస్తోంది.


వర్షపు నీటితో చెరువును తలపిస్తున్న మహాదేవపురం ప్రధాన రహదారి


రాంకీ అపార్టుమెంట్ ప్రధాన రోడ్డుపై నడుం లోతు చేరిన వర్షపు నీరు

సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలివే..

మహాదేవపురం ఆంధ్ర బ్యాంక్ సమీపంలో, రాంకీ అపార్టుమెంట్ వద్ద సమస్య తీవ్రంగా ఉంది. అడుగు లోతు వరద నీరు రోడ్డుపైనే ఉండటం, ఆ నీరు సాఫీగా వెళ్లేందుకు మ్యాన్‌హోళ్లు లేకపోవడం వల్ల సమస్య వస్తోందని స్థానికులు వాపోతున్నారు. కైసర్ నగర్ నుంచి రామన్‌చెరువు, బంధన్‌కుంట నుంచి రావి నారాయణరెడ్డి నగర్, దేవేందర్‌నగర్, మహాదేవపురం మీదుగా పరికి చెరువులో వర్షపు నీరు కలుస్తోంది. పైనుంచి వచ్చే వరద నీరు వెళ్లేందుకు నాలాలను అధికారులు ఏర్పాటు చేయకపోవడం, ఉన్న నాలా సరిపోకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. మహాదేవపురం చౌరస్తాలో వర్షపు నీరు నడుం లోతు నిలుస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు శనివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36

నాలెడ్జ్ సిటీలో రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

- మరో నలుగురికి గాయాలు


రూపక్ త్రిపాఠి(ఫైల్)

రాయదుర్గం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో టీవర్క్స్ వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందగా మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాయదుర్గం ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన రూపక్ త్రిపాఠి(32) ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో అతని సోదరుడు శాశ్వత్ త్రిపాఠితో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగా సోదరులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూనే మొబైల్ యాప్ లాంచింగ్ కార్యక్రమాన్ని రెండుమూడు రోజుల్లో నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందులో భాగంగా వారి స్వగ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు వైభవ్‌పాటిల్, యశ్‌రాజ్‌సింగ్‌తో పాటు మరొకరిని పిలిపించుకున్నారు. ఊరు నుంచి వచ్చిన మిత్రులకు గచ్చిబౌలి, మాదాపూర్ ప్రాంతంలోని ఐటీ జోన్ ప్రాంతాన్ని చూపించేందుకు రాత్రి 11గంటలకు హౌసింగ్‌బోర్డు కాలనీ నుంచి బయలుదేరారు. రూపక్ త్రిపాఠి కారును డ్రైవ్ చేస్తుండగా శనివారం తెల్లవారుజామున టీవర్క్స్ సర్కిల్ వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రూపక్ త్రిపాఠి తలకు తీవ్ర గాయాలయ్యాయి. మిగతా నలుగురికి గాయాలు కావడంతో రోడ్డుపై వెళ్లేవారు 108వాహనానికి ఫోన్ చేయడంతో వారు బాధితులను మాదాపూర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రూపక్ త్రిపాఠి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యూసుఫ్‌గూడలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో వార్ 2 సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా ఆ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జూబ్లీ చెక్‌పోస్ట్, యూసుఫ్‌గూడ బస్తీ మధ్యలో వాహనాలను మళ్లిస్తామని తెలిపారు. జూబ్లీ చెక్‌పోస్ట్ నుంచి యూసుఫ్‌గూడ వైపునకు వచ్చే వాహనాలను కృష్ణానగర్ జంక్షన్ శ్రీనగర్‌కాలనీ వైపునకు, మైత్రివనం వైపు నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్లే వాహనాలను యూసుఫ్‌గూడ బస్తీ, ఆర్‌బీఐ క్వార్టర్స్ మీదుగా కృష్ణానగర్ జంక్షన్ వైపునకు, మైత్రివనం నుంచి బోరబండ వైపునకు వెళ్లే వాహనాలను సవేరా ఫంక్షన్‌హాల్, కృష్ణకాంత్‌పార్కు, కల్యాణ్‌నగర్ వైపునకు, బోరబండ నుంచి మైత్రివనం వైపునకు వెళ్లే వాహనాలను కల్యాణ్‌నగర్ జంక్షన్, జీఎస్‌టీ కాలనీ మీదుగా ఎస్‌ఆర్‌నగర్ వైపునకు మళ్లిస్తామని చెప్పారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు.



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మియాపూర్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): మెడికవర్ ఆస్పత్రి చందానగర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి సంయుక్త ఆధ్వర్యంలో మియాపూర్‌లోని వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో రక్తపోటు, షుగర్, ఈసీజీ, ప్యాప్స్మియర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) తదితర పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ భార్గవ్, డాక్టర్ అబ్రహం లింకన్, డాక్టర్ షమీర్ సేవలందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. పర్యావరణంలో వస్తున్న మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని వారు పేర్కొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్, సంఘ సేవకుడు వెంకట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, మెడికవర్ ఆస్పత్రి ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ సిటీలో రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

- మరో నలుగురికి గాయాలు



రూపక్ త్రిపాఠి(ఫైల్)

రాయదుర్గం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో టీవర్క్స్ వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందగా మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాయదుర్గం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. చత్తీస్‌ఘడ్‌కు చెందిన రూపక్ త్రిపాఠి(32) ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో అతని సోదరుడు శాశ్వత్ త్రిపాఠితో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగా సోదరులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూనే మొబైల్ యాప్ లాంచింగ్ కార్యక్రమాన్ని రెండుమూడు రోజుల్లో నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందులో భాగంగా వారి స్వగ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు వైభవ్‌పాటిల్, యశ్ రాజ్‌సింగ్‌తో పాటు మరొకరిని పిలిపించుకున్నారు. ఊరు నుంచి వచ్చిన మిత్రులకు గచ్చిబౌలి, మాదాపూర్ ప్రాంతంలోని ఐటీ జోన్ ప్రాంతాన్ని చూపించేందుకు రాత్రి 11గంటలకు హౌసింగ్‌బోర్డు కాలనీ నుంచి బయలుదేరారు. రూపక్ త్రిపాఠి కారును డ్రైవ్ చేస్తుండగా శనివారం తెల్లవారుజామున టీవర్క్స్ సర్కిల్ వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రూపక్ త్రిపాఠి తలకు తీవ్ర గాయాలయ్యాయి. మిగతా నలుగురికి గాయాలు కావడంతో రోడ్డుపై వెళ్లేవారు 108వాహనానికి ఫోన్ చేయడంతో వారు బాధితులను మాదాపూర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రూపక్ త్రిపాఠి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు బాలాజీనగర్‌లో సంక్షేమ సంఘం ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. కాలనీ ఆవిర్భావం తర్వాత తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోబోతున్నారని స్థానికులు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం బాలాజీనగర్‌లోని హౌసింగ్‌బోర్డు కమ్యూనిటీ హాల్‌ను సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, అదే రోజున సాయంత్రం ఎన్నికల ఫలితాలు వెలువడుతాయని నిర్వాహకులు తెలిపారు. కాగా అధ్యక్ష పదవి కోసం సాధు ప్రతాప్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి పోటీ పడుతున్న విషయం తెలిసిందే. కాలనీలో నివాసం ఉండే నాయకులు, ప్రజలు బహిరంగంగా ఏ ఒక్క వర్గానికి సంపూర్ణ మద్దతు ఇవ్వకుండా మౌనంగా ఉండటంతో ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తిగా మారింది.

ఫ్లైఓవర్‌పై పైపులైన్ల మార్పు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ టూ హైటెక్ సిటీ మార్గంలో ఉన్న రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్‌పై పాడైన వర్షపు నీటి పైపులను జీహెచ్‌ఎంసీ మూసాపేట సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు శనివారం తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైపుల్లో చెత్త నిండి ఫ్లైఓవర్‌పై వర్షపు నీరు నిలిచిన విషయం తెలిసిందే. స్పందించిన అధికారులు పాతవి తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులు అమర్చారు.

కారుపై మూత్ర విసర్జన చేయొద్దన్నందుకు కత్తితో దాడి

- తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న బాధితుడు

పేట్ బషీరాబాద్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసి ఉన్న కారు వద్ద మూత్ర విసర్జన చేయొద్దన్న పాపానికి నలుగురు దుండగులు ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగింది. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట మండలం తూంకుంటకు చెందిన మున్నూరు కాపు సురేష్‌కుమార్, అతని స్నేహితులు కాసుల వంశీగౌడ్, మనీందర్‌రెడ్డి, బాల్‌రెడ్డిలు తూంకుంట నుంచి శుక్రవారం రాత్రి బిర్యానీ తినేందుకు అంగడిపేటలోని బ్రిస్ట మండీ వద్దకు వచ్చారు. కారును పార్క్ చేసి మండీ వద్దకు వెళ్లగా బంద్ చేసి ఉంది. దీంతో వారు తిరుగు ప్రయాణమయ్యేందుకు కారు వద్దకు రాగా, ఓ యువకుడు కారుపై మూత్ర విసర్జన చేస్తున్నాడు. ఇది గమనించిన వంశీగౌడ్ అలా చేయొద్దని అనడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మూత్ర విసర్జన చేస్తున్న యువకుడితో పాటు మరో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు తమ వెంట తెచ్చుకున్న కత్తితో దాడికి యత్నించారు. భయంతో ముగ్గురు స్నేహితులూ పారిపోగా ఒంటరిగా ఉన్న వంశీగౌడ్‌పై నలుగురు దుండగులు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. స్థానికులు బాధితుడిని రెనోవా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోదకు తరలించారు. ఇతనిపై దాడి చేసిన వ్యక్తి గతంలో గుండ్లపోచంపల్లిలో ఓ దళితుడిపై దాడి చేసి జైలుకెళ్లి వచ్చిన జయంత్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇతనిపై పేట్ బషీరాబాద్ పీఎస్‌లో రెండు కేసులు నమోదైనట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన
మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

నిజాంపేట్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను శనివారం ఆవిష్కరించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ దేశానికి గొప్ప నాయకులను అందించిందన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు, మహిళా నాయకురాళ్లకు, కార్యకర్తలకు శ్రీశైలంగౌడ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మాజీ అధ్యక్షుడు కూన రఘుగౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పున్న తరుణ్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జ్ సురేష్, మల్కాజ్‌గిరి జిల్లా జర్నల్ సెక్రటరీ నిఖిల్‌సాయి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అరుణ్‌గౌడ్, జిల్లా యువజన నాయకులు, నియోజకవర్గ యువజన నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రాఖీ కడుతున్న
వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి రాఖీ కడుతున్న
చందానగర్ కార్పొరేటర్ మంజులారెడ్డి



ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న మహిళలు



మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్‌కు
రాఖీ కడుతున్న మహిళలు

ఘనంగా రాఖీ వేడుకలు

గచ్చిబౌలి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రాఖీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా సోదరులకు రాఖీలు కట్టిన సోదరీమణులు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్‌కు మసీద్‌బండకు చెందిన మహిళలు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్‌కు పార్టీ మహిళా నాయకురాళ్లు, కొండాపూర్ 8వ బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణకు హోంగార్డ్స్, జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా కార్మికులకు చీరలను బహుమతిగా అందజేశారు.

హైదర్‌నగర్ పరిధిలో..

హైదర్‌నగర్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాఖీ వేడుకలను హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు ప్రేమానురాగాలను చాటుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి తారక రామారావుకు వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. అదేవిధంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు, వివేకానందనగర్ మాజీ కార్పొరేటర్ రంగారావుకు, ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు స్థానిక మహిళలు రాఖీలు కట్టారు. నాయకులు మహిళలకు బహుమతులు అందజేశారు. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి చందానగర్ కార్పొరేటర్ మంజులారెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



వివేకానందనగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుకు
రాఖీ కడుతున్న మహిళలు



కమాండెంట్ రామకృష్ణకు రాఖీ కడుతున్న పారిశుధ్య కార్మికులు



శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్‌కు రాఖీ కడుతున్న పార్టీ నాయకురాలు అనూషాయాదవ్



ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
మారెళ్ల శ్రీనివాసరావుకు రాఖీ కడుతున్న మహిళలు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- అడ్డగుట్ట కాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ ప్రారంభం
- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్నామని వెల్లడి



మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్ట కాలనీలో రూ.6,36,78,000తో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. అడ్డగుట్ట కాలనీలో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా అన్ని హంగులతో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మించామని, నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రజలు శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సరైన వేదిక లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు ఈ హాల్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అన్ని సౌకర్యాలు, నాణ్యత ప్రమాణాలతో నిర్మించామని, ఫంక్షన్‌హాల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి గతంలో సీఎం రేవంత్‌రెడ్డి రూ.1650 కోట్లు మంజూరు చేశారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకెళ్తున్నామని చెప్పారు.

హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ ప్రారంభం కావడంతో అడ్డగుట్ట కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయిన మూడేళ్ల తర్వాత ప్రారంభమైందని, ఇప్పుడు కాలనీలో అన్ని వసతులతో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. అడ్డగుట్ట కాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా బండ నారసింహుడి ఆలయ వార్షికోత్సవం



పల్లకీ సేవలో కార్పొరేటర్
విజయారెడ్డి, భక్తులు

ఖైరతాబాద్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): బండ నరసింహస్వామి 279వ వార్షిక మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఖైరతాబాద్‌లో స్వయంభువుగా వెలసిన నరసింహస్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరి కనిపించారు. శుక్రవారం ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారి సేవాకాలం, బాలభోగము, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము, స్వామివారి కల్యాణం, నిత్య హోమం నిర్వహించారు. రాత్రి జరిగిన పల్లకీ సేవకు ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరై పల్లకీ మోశారు. స్వామివారి ఉత్సవమూర్తిని ఖైరతాబాద్‌లోని అన్ని పురవీధుల్లో అర్ధరాత్రి వరకు ఊరేగించారు. అడుగడుగునా స్థానికులు కొబ్బరికాయలు, దీపంతలు, నీళ్ల శాఖలతో స్వాగతం పలికి పూజలు చేశారు. ఆలయంలో విజయారెడ్డితో పాటు వైష్ణవ సంఘం అధ్యక్షుడు అశ్వాపురం వేణుమాధవ్, ప్రముఖ నిర్మాత, దర్శకుడు లయన్ సాయివెంకట్, రాజేందర్ యాదవ్, మహేందర్‌బాబు, మహేష్‌యాదవ్ పూజలు చేశారు. ఆలయ అర్చకులు తింత్రిణీపురం శ్రీహరిస్వామి, వెంకటేష్‌స్వామి తదితరులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్నదానం చేశారు.

నేడు యూసుఫ్‌గూడలో ట్రాఫిక్ ఆంక్షలు

- వార్ 2 సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా..

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఆదివారం వార్ 2 సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా యూసుఫ్‌గూడ పోలీస్ లైన్స్ ప్రాంతంలో సాయంత్రం ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జూబ్లీ చెక్‌పోస్ట్, యూసుఫ్‌గూడ బస్తీ మధ్యలో వాహనాలను మళ్లిస్తామని తెలిపారు. జూబ్లీ చెక్‌పోస్ట్ నుంచి యూసుఫ్‌గూడ వైపునకు వచ్చే వాహనాలను కృష్ణానగర్ జంక్షన్ శ్రీనగర్ కాలనీ వైపునకు, మైత్రివనం వైపు నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్లే వాహనాలను యూసుఫ్‌గూడ బస్తీ, ఆర్‌బీఐ క్వార్టర్స్ మీదుగా కృష్ణానగర్ జంక్షన్ వైపునకు మళ్లిస్తారు. మైత్రివనం వైపు నుంచి బోరబండ వైపునకు వెళ్లే వాహనాలను సవేరా ఫంక్షన్ హాల్, కృష్ణకాంత్ పార్కు, కళ్యాణ్‌నగర్ వైపునకు, బోరబండ నుంచి మైత్రివనం వైపునకు వెళ్లే వాహనాలను కళ్యాణ్‌నగర్ జంక్షన్, జీటీఎస్ కాలనీ మీదుగా ఎస్ఆర్‌నగర్ వైపునకు మళ్లిస్తారు. ఈ రూట్లలో తిరిగే వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి రద్దీని నివారించాలని ఆయన కోరారు.



కార్పొరేటర్ రాగంకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే గాంధీ,
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్లు



కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్‌ను గజమాలతో సత్కరించి
శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు, కార్యకర్తలు

ఘనంగా కార్పొరేటర్ నాగేందర్ జన్మదిన వేడుకలు

గచ్చిబౌలి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చి పుష్పగుచ్ఛాలు, గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై రాగంకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులారెడ్డి, కుమార్‌యాదవ్, నార్నె శ్రీనివాసరావు, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు రాజుయాదవ్, కొండల్‌రెడ్డి, చాంద్‌పాషా తదితరులు రాగం నాగేందర్ యాదవ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గోపీనగర్, నల్లగండ్ల, లింగంపల్లి, నేతాజీనగర్, నెహ్రూనగర్, గచ్చిబౌలి శ్రీరాంనగర్, మసీద్‌బండ తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి శుభాకాంక్షలు చెప్పారు.



అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి
జన్మదిన వేడుకలు చేసుకుంటున్న కార్పొరేటర్ రాగం

చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు

- రాకపోకలకు వాహనదారుల అవస్థలు

గాజులరామారం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారులు వర్షపు నీటితో చెరువులను తలపిస్తున్నాయి. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం రాంకీ అపార్టుమెంట్ ముందు, గాజులరామారం గ్రామం చిత్తారమ్మ ఆలయం సమీపంలో ఉన్న ప్రధాన రోడ్లు వర్షం నీటితో నిండిపోతున్నాయి. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేయకపోవడంతో వాహనదారులు, స్థానికులు రోడ్లపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడిందంటే ద్విచక్రవాహనాలు ఆ నీటిలో కొట్టుకుపోయేలా వరద రావడంతో వాహనదారులు గంటల కొద్దీ రోడ్లపైనే తడిసి ముద్దవుతున్నారు. వాహనాలు వర్షపునీటిలో ఆగిపోవడం వల్ల నెట్టుకుంటూ వెళ్లాల్సి వస్తోంది.

సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలివే..

మహాదేవపురం ఆంధ్ర బ్యాంక్ సమీపంలో, రాంకీ అపార్టుమెంట్ వద్ద సమస్య తీవ్రంగా ఉంది. అడుగు లోతు వరద నీరు రోడ్డుపైనే ఉండటం, ఆ నీరు సాఫీగా వెళ్లేందుకు మ్యాన్‌హోళ్లు లేకపోవడం వల్ల సమస్య వస్తోందని స్థానికులు వాపోతున్నారు. కైసర్ నగర్ నుంచి రామన్‌చెరువు, బంధన్‌కుంట నుంచి రావి నారాయణరెడ్డినగర్, దేవేందర్‌నగర్, మహాదేవపురం మీదుగా పరికి చెరువులో వర్షపు నీరు కలుస్తోంది. పైనుంచి వచ్చే వరద నీరు వెళ్లేందుకు నాలాలను అధికారులు ఏర్పాటు చేయకపోవడం, ఉన్న నాలా సరిపోకపోవడం వల్ల ఇన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని మహాదేవపురం కాలనీవాసులు చెబుతున్నారు. ఆంధ్ర బ్యాంక్ ప్రధాన రోడ్డు నుంచి మహాదేవపురం చౌరస్తా వరకు వర్షపు నీరు నడుం లోతు నిలుస్తున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



వర్షపు నీటితో చెరువును తలపిస్తున్న
మహాదేవపురం ప్రధాన రహదారి



రాంకీ అపార్టుమెంట్ ప్రధాన రోడ్డుపై
నడుము లోతు చేరిన వర్షపు నీరు



గాజులరామారం హెచ్‌పీ పెట్రోల్ బంక్
ఎదురు రోడ్డుపై చేరిన వర్షపు నీరు



ముగింపు సదస్సులో పాల్గొన్న ముఖ్య అతిథులు

వీఎన్‌ఆర్‌వీజేఐఈటీలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని వీఎన్‌ఆర్‌వీజేఐఈటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఐసీఏసీ ఈసీఎస్ అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ముగింపు వేడుకల్లో ఆర్‌జేయూకేటీ ఇన్‌చార్జ్ ఉప కులపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎ.గోవర్ధన్ ఆన్‌లైన్ వేదికగా పాల్గొనగా, ఇస్రో పూర్వ సంచాలకుడు జ్ఞానగాంధీ వాసుదేవన్ గౌరవ అతిథిగా, మొబైల్ యాప్స్ ఇండియా సంస్థ సీనియర్ ఉపాధ్యక్షుడు శంకర్ ముక్కపాటి ప్రత్యక్షంగా, టైమ్స్ ఇంటర్నేషనల్ సంస్థలో ప్రొడక్ట్ హెడ్ డాక్టర్ నిశాంత్ సిన్హా ఆన్‌లైన్ వేదికగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకుడు డాక్టర్ బి. చెన్నకేశవరావు, ఆచార్య డాక్టర్ రవి వడ్లమాని, ఆచార్య డాక్టర్ సప్తర్షి సేన్‌గుప్తా, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో మర్చిపోయిన బ్యాగును తిరిగి అప్పగించిన పోలీసులు



బ్యాగును బాధితులకు అందిస్తున్న పోలీసులు

జీడిమెట్ల, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాఖీ కట్టడానికి తన సోదరుని ఇంటికి ఆటోలో బయలుదేరిన ఓమహిళ విలువైన వస్తువులు ఉన్న బ్యాగును ఆటోలో మరిచిపోయింది. జీడిమెట్ల క్రైమ్ అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందించి ఆటోను పట్టుకుని ఆ వస్తువులను బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే.. గాజులరామారం ప్రాంతంలోని ఉషోదయ టవర్స్‌లో నివాసం ఉంటున్న జి.అండాలు శనివారం మధ్యాహ్నం 2.15 నిమిషాలకు గాజులరామారం నుంచి గుమ్మడిదలలోని తన సోదరుని ఇంటికి ఆటోలో బయలుదేరింది. ఈ క్రమంలో ఆమె తన బ్యాగ్‌ను ఆటలో మర్చిపోయి వెళ్లింది. బ్యాగ్ మరిచిపోయానని గుర్తించిన అండాలు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. బ్యాగులో 10వేల రూపాయాల విలువ చేసే దుస్తులు, ఇతర వస్తువులు ఉన్నాయి. జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కనకయ్య ఆధ్వర్యంలో క్రైమ్ సిబ్బంది సీసీ ఫుటేజ్ ఆధారంగా ఆటోను గుర్తించి బ్యాగును తిరిగి అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న గూడ ఐలయ్యగౌడ్

'రిజర్వేషన్ల సాధనకు సకల జనుల పోరాటం సాగించాలి'

జీడిమెట్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ 42 శాతం సాధన కోసం సకజనుల పోరాటం కొనసాగించి, బీసీల ఐక్యతను చాటి చెబుదామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్యగౌడ్ అన్నారు. జగద్గిరిగుట్టలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో జేమ్స్, అమర్‌బాబు, జనార్ధన్, యాదగిరి, సాయి పాల్గొన్నారు.



ముగింపు వేడుకల్లో పాల్గొన్న ముఖ్య అతిథులు

వీఎన్ఆర్‌వీజేఐఈటీలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలోని వీఎన్ఆర్‌వీజేఐఈటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఐసీఏసీ ఈసీఎస్ అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ముగింపు వేడుకల్లో ఆర్‌జేయూకేటీ ఇన్‌చార్జ్ ఉప కులపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎ.గోవర్ధన్ ఆన్‌లైన్ వేదికగా పాల్గొనగా, ఇస్రో పూర్వ సంచాలకుడు జ్ఞానగాంధీ వాసుదేవన్ గౌరవ అతిథిగా, వెబైల్ యాప్స్ ఇండియా సంస్థ సీనియర్ ఉపాధ్యక్షుడు శంకర్ ముక్కపాటి ప్రత్యక్షంగా, టైమ్స్ ఇంటర్నేషనల్ సంస్థలో ప్రోడక్ట్ హెడ్ డాక్టర్ నిశాంత్ సిన్హా ఆన్‌లైన్ వేదికగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకుడు డాక్టర్ బి. చెన్నకేశవరావు, ఆచార్య డాక్టర్ రవి వడ్లమాని, ఆచార్య డాక్టర్ సప్తర్షి సేన్‌గుప్తా, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలి కుటుంబసభ్యుడికి బ్యాగును అందజేస్తున్న పోలీసులు

ఆటోలో మర్చిపోయిన బ్యాగు అప్పగింత

జీడిమెట్ల, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): రాఖీ కట్టడా నికి తన సోదరుడి ఇంటికి ఆటోలో బయలుదేరిన మహిళ విలువైన వస్తువులతో ఉన్న బ్యాగ్‌ను ఆటోలో మరిచిపో యింది. జీడిమెట్ల క్రైమ్ అధికా రులు, సిబ్బంది సకాలంలో స్పందించి ఆటోను గుర్తించి బాధితురాలికి బ్యాగును తిరిగి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. గాజులరామారం ప్రాంతంలోని ఉషోదయ టవర్స్‌లో నివాసముంటున్న జి.ఆండాల్ శనివారం మధ్యాహ్నం 2.15 నిమిషాలకు గాజులరామారం నుంచి గుమ్మడిదలలో ఉండే తన సోదరుడి ఇంటికి ఆటోలో బయలు దేరింది. ఆటో దిగే హడావుడిలో తన బ్యాగును ఆటోలో మరిచి పో యింది. తర్వాత ఈ విషయం గుర్తించిన ఆమె జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. బ్యాగులో రూ.10 వేలు విలువ చేసే వస్త్రాలు, ఇతర వస్తువులు ఉన్నాయి. జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కనకయ్య ఆధ్వర్యంలో క్రైమ్ సిబ్బంది సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా ఆటోను గుర్తించి బ్యాగును స్వాధీనం చేసుకుని బాధితురాలి కుటుంబసభ్యులకు అందజేశారు

నాలెడ్జ్ సిటీలో రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

● మరో నలుగురికి గాయాలు



రూపక్ త్రిపాఠి(ఫైల్)

రాయదుర్గం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో టీవర్క్స్ వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందగా మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాయదుర్గం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. చత్తీస్‌ఘడ్‌కు చెందిన రూపక్ త్రిపాఠి(32) ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో అతని సోదరుడు శాశ్వత్ త్రిపాఠితో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగా సోదరులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూనే మొబైల్ యాప్ లాంచింగ్ కార్యక్రమాన్ని రెండుమూడు రోజుల్లో నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందులో భాగంగా వారి స్వగ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు వైభవ్‌పాటిల్, యశ్‌రాజ్‌సింగ్‌తో పాటు మరొకరిని పిలిపించుకున్నారు. ఊరు నుంచి వచ్చిన మిత్రులకు గచ్చిబౌలి, మాదాపూర్ ప్రాంతంలోని ఐటీ జోన్ ప్రాంతాన్ని చూపించేందుకు రాత్రి 11గంటలకు హౌసింగ్‌బోర్డు కాలనీ నుంచి బయలుదేరారు. రూపక్ త్రిపాఠి కారును డ్రైవ్ చేస్తుండగా శనివారం తెల్లవారుజామున టీవర్క్స్ సర్కిల్ వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రూపక్ త్రిపాఠి తలకు తీవ్ర గాయాలయ్యాయి. మిగతా నలుగురికి గాయాలు కావడంతో రోడ్డుపై వెళ్లేవారు 108వాహనానికి ఫోన్ చేయడంతో వారు బాధితులను మాదాపూర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రూపక్ త్రిపాఠి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు బాలాజీనగర్‌లో సంక్షేమ సంఘం ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. కాలనీ ఆవిర్భావం తర్వాత తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోబోతున్నారని స్థానికులు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం బాలాజీనగర్‌లోని హౌసింగ్‌బోర్డు కమ్యూనిటీ హాల్‌ను సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, అదే రోజున సాయంత్రం ఎన్నికల ఫలితాలు వెలువడుతాయని నిర్వాహకులు తెలిపారు. కాగా అధ్యక్ష పదవి కోసం సాధు ప్రతాప్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి పోటీ పడుతున్న విషయం తెలిసిందే. కాలనీలో నివాసం ఉండే నాయకులు, ప్రజలు బహిరంగంగా ఏ ఒక్క వర్గానికి సంపూర్ణ మద్దతు ఇవ్వకుండా మౌనంగా ఉండటంతో ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తిగా మారింది.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు రాఖీలు కట్టిన మహిళలు



మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు రాఖీలు కడుతున్న మహిళలు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు రాఖీ కడుతున్న సోదరి



బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డికి రాఖీలు కడుతున్న మహిళలు

ఘనంగా రాఖీ వేడుకలు

జోన్‌బృందం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శనివారం రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రేమానురాగాలు కలగల్సి తమకు రక్షగా ఉండాలని ఆకాంక్షిస్తూ అన్న, తమ్ముళ్లకు సోదరీమణులు రాఖీలు కట్టారు. పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులకు పలువురు మహిళా నాయకులు రాఖీలు కట్టి, స్వీట్లు పంచిపెట్టారు. ప్రతీ కుటుంబంలో ఆడపడుచులు అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఆశీస్సులు తీసుకున్నారు.

డాక్టర్ సరోజినీ నాయుడు పార్కులో ...

నిజాంపేట ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లోని డాక్టర్ సరోజినీ నాయుడు పార్కులో ఆర్ఎస్ఎస్ సింధూర్ విజయ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ ఉత్సవం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న హిందువులందరూ "నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష, మన మందరం దేశానికి, ధర్మానికి, మన సంస్కృతికి రక్ష" అంటూ రక్షా బంధన్ కట్టుకున్నారు. బలి చక్రవర్తికి లక్ష్మీదేవి, ఇంద్రుడికి శశిదేవి రక్షా బంధన్ కట్టడం నుంచి మొదలైన ఈ రక్షా బంధన్ పండుగ గురించి వక్తగా విచ్చేసిన రఘూజీ వివరించారు. శివకుమార్ గుప్తా, డాక్టర్ వెంకన్న పర్యవేక్షణలో జరిగిన ఈ కార్య క్రమంలో సత్య పాటిపల్లి, నవీన్‌చందర్, డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, నరేంద్రచౌదరి, ప్రొ.చంద్రమౌళి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్నలకు రాఖీలు కడుతున్న అక్కా చెల్లెళ్లు



చింతల్‌లో అక్కలకు రాఖీ కట్టి, ఆశీర్వాదం తీసుకుంటున్న సోదరుడు



రక్షాబంధన్ ఉత్సవ్‌లో మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ సింధూర్ విజయ్



బహదూర్‌పల్లిలో సోదరులకు రాకీలు కడుతున్న సోదరీమణులు



కాంగ్రెస్ నాయకుడు కేఎం ప్రతాప్‌కు రాఖీలు కడుతున్న మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, శివపార్వతి తదితరులు



సూరారంలో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణకు రాఖీలు కడుతున్న సోదరీమణులు



కార్మిక నాయకుడు చింతల్ నాగరాజుకు రాఖీలు కడుతున్న సోదరీమణులు



మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావుకు రాఖీ కడుతున్న కాంగ్రెస్ నాయకురాలు



బీజేపీనాయకులు శేఖర్‌యాదవ్‌కు రాఖీలు కడుతున్న సోదరిమణులు

చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు

● రాకపోకలకు వాహనదారుల అవస్థలు

గాజులరామారం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారులు వర్షపు నీటితో చెరువులను తలపిస్తున్నాయి. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం రాంకీ అపార్టుమెంట్ ముందు, గాజులరామారం గ్రామం చిత్తారమ్మ ఆలయం సమీపంలో ఉన్న ప్రధాన రోడ్లు వర్షం నీటితో నిండిపోతున్నాయి. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేయకపోవడంతో వాహనదారులు, స్థానికులు రోడ్లపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడిందంటే ద్విచక్రవాహనాలు ఆ నీటిలో కొట్టుకుపోయేలా వరద రావడంతో వాహనదారులు గంటల కొద్దీ రోడ్లపైనే తడిసి ముద్దవుతున్నారు. వాహనాలు వర్షపునీటిలో ఆగిపోవడం వల్ల నెట్టుకుంటూ వెళ్లాల్సి వస్తోంది.

సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలివే..



వర్షపు నీటితో చెరువును తలపిస్తున్న మహాదేవపురం ప్రధాన రహదారి



రాంకీ అపార్టుమెంట్ ప్రధాన రోడ్డుపై నడుము లోతు చేరిన వర్షపు నీరు

మహాదేవపురం ఆంధ్ర బ్యాంక్ సమీపంలో, రాంకీ అపార్టుమెంట్ వద్ద సమస్య తీవ్రంగా ఉంది. అడుగు లోతు వరద నీరు రోడ్డుపైనే ఉండటం, ఆ నీరు సాఫీగా వెళ్లేందుకు మ్యాన్‌హోళ్లు లేకపోవడం వల్ల సమస్య వస్తోందని స్థానికులు వాపోతున్నారు. కైసర్ నగర్ నుంచి రామన్‌చెరువు, బంధన్‌కుంట నుంచి రావి నారాయణరెడ్డినగర్, దేవేందర్‌నగర్, మహాదేవపురం మీదుగా పరికి చెరువులో వర్షపు నీరు కలుస్తోంది. పైనుంచి వచ్చే వరద నీరు వెళ్లేందుకు నాలాలను అధికారులు ఏర్పాటు చేయకపోవడం, ఉన్న నాలా సరిపోకపోవడం వల్ల ఇన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని మహాదేవపురం కాలనీవాసులు చెబుతున్నారు. ఆంధ్ర బ్యాంక్ ప్రధాన రోడ్డు నుంచి మహాదేవపురం చౌరస్తా వరకు వర్షపు నీరు నడుం లోతు నిలుస్తున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



గాజులరామారం హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురు రోడ్డుపై చేరిన వర్షపు నీరు



శ్రీరామ్‌నగర్ కాలనీ ప్రధాన రోడ్డులో ఇదీ పరిస్థితి



యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

నిజాంపేట, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను శనివారం ఆవిష్కరించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ దేశానికి గొప్ప నాయకులను అందించిందన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు, మహిళా నాయకురాళ్లకు, కార్యకర్తలకు శ్రీశైలంగౌడ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మాజీ అధ్యక్షుడు కూన రఘుగౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పున్న తరున్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జ్ సురేష్, మల్కాజ్‌గిరి జిల్లా జర్నల్ సెక్రటరీ నిఖిల్‌సాయి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అరుణ్‌గౌడ్, జిల్లా యువజన నాయకులు, నియోజకవర్గ యువజన నాయకులు పాల్గొన్నారు.

పందుల సంచారాన్ని నివారించాలి

గాజులరామారం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం నుంచి దేవేందర్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన ఉన్న ఖాళీ ప్రదేశం పందులకు ఆవాసంగా మారింది. ఇక్కడి ఖాళీ ప్రదేశంలో కొందరు స్థానికులు తమ ఇళ్లలోని చెత్తను తెచ్చి పడేస్తున్నారు. పై నుంచి వస్తున్న మురుగునీరు వల్ల చెత్త కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది. ఈ చెత్తలో పొర్లాడుతున్న పందులు వేగంగా పరుగెత్తుకుంటూ వచ్చి రోడ్డుపై వెళ్తున్న వాహనాలకు అడ్డు వస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు పందులను చూసి సడన్ బ్రేక్ వేయడంలో జారి పడిపోతున్నారు.పందుల వల్ల మెదడు వాపు వ్యాధి ప్రబలే ప్రమా దం ఉందని సమీపంలోని ఇళ్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పందుల సంచారాన్ని నివారించడంతో పాటు ఖాళీ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

వర్షం వచ్చిన ప్రతిసారీ ఇంతే !

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వర్షం కురిసిన ప్రతిసారీ ప్రధాన రహదారిపై నీరు రోజుల తరబడి ఉంటోంది. దీంతో ఆ రహదారి గుండా పాదచా రులు వెళ్తుంటే వాహనాలు వెళ్తున్నప్పుడు ఆ నీరంతా వారిపై పడి దుస్తులు పాడైపోతున్నాయని పలువురు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని జిద్గిరిగుట్ట నుంచి ఐడీపీఎల్‌కు వెళ్లే ప్రధాన రహదారిలోని రంగారెడ్డినగర్ బస్టాప్ సమీపంలో గత 20 ఏళ్లుగా నీళ్ల రహదారిపై నిలుస్తున్నాయని, ఈ సమస్యను ఐలా, జీహెచ్ఎంసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వివరించి నా సమస్య నేటికీ పరిష్కారం కాలేదని ఆప్రాంత వాసులు, పాదచారులు చెప్తున్నారు. వర్షం నీరు వెళ్లే నాలా ప్రాంతంలో ఇసుక, కంకర, ఇటుకలు పోసి వ్యాపారం చేస్తుండటంతో నాలా కుంచించుకుపోయి సమస్య తలెత్తుతోంది. గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై వర్షం నీరు నిలువ కుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



రహదారిపై నిలిచిన నీరు

కారుపై మూత్ర విసర్జన చేయొద్దన్నందుకు కత్తితో దాడి

●తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న బాధితుడు

పేట్ బషీరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసి ఉన్న కారు వద్ద మూత్ర విసర్జన చేయొద్దన్న పాపానికి నలుగురు దుండగులు ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగింది. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... శామీర్‌పేట మండలం తూంకుంటకు చెందిన మున్నూరు కాపు సురేష్ కుమార్, అతని స్నేహితులు కాసుల వంశీగౌడ్, మనీందర్‌రెడ్డి, బాల్‌రెడ్డిలు తూంకుంట నుంచి శుక్రవారం రాత్రి బిర్యానీ తినేందుకు అంగడిపేటలోని బ్రిస్ట మండీ వద్దకు వచ్చారు. కారును పార్క్ చేసి మండీ వద్దకు వెళ్లగా బంద్ చేసి ఉంది. దీంతో వారు తిరుగు ప్రయాణమయ్యేందుకు కారు వద్దకు రాగా, ఓ యువకుడు కారుపై మూత్ర విసర్జన చేస్తున్నాడు. ఇది గమనించిన వంశీగౌడ్ అలా చేయొద్దని అనడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మూత్ర విసర్జన చేస్తున్న యువకుడితో పాటు మరో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు తమ వెంట తెచ్చుకున్న కత్తితో దాడికి యత్నించారు. భయంతో ముగ్గురు స్నేహితులూ పారిపోగా ఒంటరిగా ఉన్న వంశీగౌడ్‌పై నలుగురు దుండగులు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. స్థానికులు బాధితుడిని రెనోవా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోదకు తరలించారు. ఇతనిపై దాడి చేసిన వ్యక్తి గతంలో గుండ్లపోచంపల్లిలో ఓ దళితుడిపై దాడి చేసి జైలుకెళ్లి వచ్చిన జయంత్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇతనిపై పేట్ బషీరాబాద్ పీఎస్‌లో రెండు కేసులు నమోదైనట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పండగపూట బస్సుల కొరత!

● గంటల కొద్దీ బస్టాప్‌ల్లో ప్రయాణికుల నిరీక్షణ

దుండిగల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : రాఖీ పండుగ వేళ ఆర్టీసీ బస్సుల కొరత నెలకొంది. ఫలితంగా .. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తా, బహదూర్‌పల్లి, సాయిబాబానగర్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో ప్రధాన రహదారుల్లోని బస్టాప్‌ల వద్ద ప్రయాణికులు గంటల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించింది. ఉదయం సమయంలో బస్సులు అడపా దడపా నడిచినా.. మధ్యాహ్నా 2 గంటల తర్వాత రోడ్లపై అసలు బస్సుల జాడ లేదు. గంట పాటు వేచి చూస్తే ఒక బస్సు వచ్చేది. అది కూడా ప్రయాణికులతో కిక్కిరిసిపోయి ఉండేది. దీంతో మహిళలు, వృద్ధులు బస్సులో ఎక్కలేక ఇబ్బందులు పడ్డారు. అసలు బస్సులు ఎందుకు రావడం లేదో తెలియక నానా ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు. దీనికి తోడు బుక్ చేయగా, నిమిషాల వ్యవధిలోనే వచ్చే క్యాబ్‌లు కూడా రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు.

తీవ్ర ట్రాఫిక్ సమస్య..

శనివారం ఉదయం నుంచి రోడ్లపై తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది. రాఖీ పండుగతో పాటు రెండు రోజులు వరుస సెలవులు రావడంతో నగర శివారు ప్రాంతాల నుంచి, నగరం నుంచి గ్రామాలకు పెద్ద సంఖ్యలో జనం తమ స్వగ్రామాలకు బయలుదేరడంతో వాహనాల రద్దీతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. సిగ్నల్స్ వద్ద, అదే విధంగా మూలమలుపు వద్ద, పలుకూడళ్ల వద్ద ట్రాఫిక్ కంట్రోల్ తప్పింది. ట్రాఫిక్‌ను నియంత్రించే వారు లేకపోవడంతో వాహనదారులు వాహనాలను అడ్డదిడ్డంగా నడపటంతో ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది. ముఖ్యంగా సూరారం, సాయిబాబానగర్ చౌరస్తా, షాపూర్‌నగర్ రంగాథియేటర్ ప్రాంతాల్లో ప్రధాన కూడళ్ల వద్ద భారీ వాహనాలు రావడం, ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోలు వంటివి అడ్డదిడ్డంగా రావడంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. ప్రతీ రోజూ ఎక్కడికక్కడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసే వారు కానీ, రాఖీ పండుగ రోజు ట్రాఫిక్ సమస్యను కంట్రోల్ చేయడానికి పోలీసులు కనిపించలేదు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు ఉన్న సాయిబాబా నగర్ చౌరస్తా వద్ద సూరారం నుంచి వచ్చే వాహనాలు బాలానగర్‌కు వెళ్లే క్రమంలో అదే మూలమలుపు వద్ద అడ్డదిడ్డంగా వాహనాలు రావడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రతరమైంది. గంటల కొద్దీ ట్రాఫిక్‌లో వాహనదారులు నరకం చూశారు. అదే చౌరస్తా నుంచి సాయిబాబానగర్ వెళ్లే రోడ్డులో అటు పక్క తవ్విన రోడ్డు, మరోపక్క అడ్డదారిలో స్టార్ హోటళ్ల పక్కనుంచి వచ్చిన వాహనాలు కారణంగా ఈ ప్రాంతంలో శనివారం ట్రాఫిక్ సమస్య ఎక్కువ నెలకొందని చెప్పవచ్చు.